ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేది: 26.07.2026 సమయం: 07.05 గంటలు

ముఖ్యాంశాలు

1. మూడు దేశాల పర్యటనను ముగించుకుని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఈ ఉదయం న్యూఢిల్లీకి చేరుకున్నారు.
2. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఈరోజు సాయంత్రం - వికసిత్ వైబ్రెంట్ విలేజ్ ప్రోగ్రామ్ 2026లో పాల్గొనే వారితో సంభాషిస్తారు.
3. ప్రధానమంత్రి నరేంద్రమోదీ తన మనసులోని ఆలోచనలను దేశ, విదేశాల ప్రజలతో పంచుకునే మన్ కీ బాత్ ప్రసంగం ఈ ఉదయం 11 గంటలకు ఆకాశవాణిలో ప్రసారం అవుతుంది.
4. మూడు టీ20ల పురుషుల క్రికెట్ సిరీస్ లో భాగంగా నిన్న హరారేలో జరిగిన రెండవ మ్యాచ్ లో భారత్ – జింబాబ్వే పై 90 పరుగుల తేడాతో విజయం సాధించింది.

-------------------------------

**PRESIDENT VISIT**

రాష్ట్రపతి ద్రౌపది ముర్ము మోల్డోవా, నార్త్ మాసిడోనియా, రొమేనియా దేశాలలో పర్యటనను ముగించుకుని ఈ ఉదయం న్యూఢిల్లీకి చేరుకున్నారు. ఈ పర్యటనలో మూడు యూరోపియన్ దేశాలతో భారతదేశ వ్యూహాత్మక భాగస్వామ్యాలను బలపరచడం, పరస్పర ఆసక్తిగల రంగాలలో సహాకారాన్ని విస్తరించడం లక్ష్యంగా రాష్ట్రపతి ఉన్నత స్థాయి చర్చలు జరిపారు. ఈ పర్యటన సందర్భంగా రాష్ట్రపతి ఆయా దేశాల అధ్యక్షులతో ఉన్నత స్థాయి చర్చలు జరిపారు. వ్యాపార వేదికలను ఉద్దేశించి ప్రసంగించారు ప్రవాస భారతీయులతో సంభాషించారు.

రొమేనియాలోని బుకారెస్ట్ యూనివర్శిటీ ఆఫ్ ఎకనామిక్ స్టడీస్ నుండి రాష్ట్రపతి గౌరవ పురస్కారాన్ని అందుకున్నారు. ఇది భారత్, రొమేనియా మధ్య పెరుగుతున్న విద్యాపరమైన, ప్రజల మధ్య సంబంధాలను ప్రతిబింబిస్తుంది. ఈ పర్యటనలో ఆమె భారత వేగవంతమైన ఆర్థిక వృద్ధి, సాంకేతిక పురోగతి, ప్రపంచ సహకారం పట్ల ఉన్న నిబద్ధతను పునరుద్ఘాటించారు. అలాగే వాణిజ్యం, ఆవిష్కరణలు, విద్య, డిజిటల్ టెక్నాలజీ, పునరుత్పాదక ఇంధన రంగాలలో పటిష్టమైన భాగస్వామ్యాలను ప్రోత్సహించారు.

**NSD**

---------------------------

**PM - VIKSIT VIBRANT VILLAGE**

ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఈరోజు సాయంత్రం వీడియో కాన్ఫరెన్సింగ్ ద్వారా వికసిత్ వైబ్రెంట్ విలేజ్ ప్రోగ్రామ్ 2026లో పాల్గొనే వారితో సంభాషిస్తారు. ప్రతి రాష్ట్రం, కేంద్రపాలిత ప్రాంతానికి ప్రాతినిధ్యం వహిస్తున్న 400 మందికి పైగా యువత ఈ కార్యక్రమంలో - ప్రధాన మంత్రితో ముచ్చటిస్తారు. లద్దా  , హిమాచల్ ప్రదేశ్, ఉత్తరాఖండ్ రాష్ట్రాలలోని 74 వైబ్రెంట్ గ్రామాలను కవర్ చేస్తూ, వికసిత్ వైబ్రెంట్ విలేజ్ ప్రోగ్రామ్ 2026 గత నెల 4 నుండి 30వ తేదీ వరకు రెండు దశల్లో నిర్వహించారు. మూడు లక్షలకు పైగా యువత భాగస్వామ్యం ఉన్న దేశవ్యాప్త ఆన్‌లైన్ క్విజ్ పోటీ ద్వారా ఇందులో పాల్గొనేవారిని ఎంపిక చేశారు.

ఈ కార్యక్రమంలో భాగంగా, పాల్గొనేవారు స్థానికులతో కలిసి నివసించారు. అలాగే స్వచ్ఛతా డ్రైవులు, ప్రభుత్వ పథకాలపై అవగాహన సదస్సులు, యువ సమ్మేళనాలు, సాంస్కృతిక మార్పిడి కార్యక్రమాలు, మొక్కలు నాటే కార్యక్రమాలు, మినీ మోడల్ పంచాయతీ సిమ్యులేషన్‌లు, స్థానిక కళాకారులతో పరస్పర సంభాషణలు, వ్యూహాత్మక ప్రాముఖ్యత గల సంస్థలను సందర్శించడం వంటి కార్యకలాపాలను చేపట్టారు. దేశ సరిహద్దు ప్రాంతాల సామాజిక-ఆర్థిక పరస్థితులు, సాంస్కృతిక వారసత్వం, అభివృద్ధి ఆకాంక్షలపై ఈ

కార్యక్రమంలో దృష్టి సారించారు. నా యువ భారత్ ద్వారా అమలు జరుగుతున్న వికసిత్ వైబ్రెంట్ విలేజ్ ప్రోగ్రామ్, భారతదేశ సరిహద్దు గ్రామాలను దేశపు మొదటి గ్రామాలుగా పరిగణించాలనే ప్రధాన మంత్రి దృక్పథాన్ని సాకారం చేయడానికి, 'వికసిత్ భారత్' ప్రయాణంలో వాటిని క్రియాశీల భాగస్వాములుగా చేయడానికి రూపొందించబడింది.

**NSD**

---------------------------

**GOVT - CJP TALKS**

తమ డిమాండ్లను ప్రభుత్వం అంగీకరించడంతో సీజేపీ ఆందోళనను విరమించుకుంది. పరీక్షా విధానంలో సంస్కరణలు, పేపర్ లీక్‌లను నివారించే చర్యలపై డిమాండ్ల గురించి బీజేపీ జాతీయ అధ్యక్షుడు, కేంద్ర మంత్రులు జేపీ నడ్డా, డాక్టర్ జితేంద్ర సింగ్ నిన్న సీజేపీ ప్రతినిధి బృందంతో మూడవ విడత చర్చలు జరిపారు.నిన్న న్యూఢిల్లీలో సీజేపీ ప్రతినిధి బృందంతో కలిసి సంయుక్తంగా నిర్వహించిన విలేకరుల సమావేశంలో జేపీ నడ్డా మాట్లాడుతూ, నిరసనకారులపై ఎలాంటి చర్యలు తీసుకోకూడదని, వారిపై ఎలాంటి FIR లు నమోదు చేయకూడదనే సీజేపీ డిమాండ్లను ప్రభుత్వం అంగీకరించిందని తెలిపారు. ఒకవేళ ఏవైనా FIR లు నమోదైతే వాటిని ఉపసంహరించుకుంటామని నడ్డా తెలిపారు. నీట్ యూజీ పేపర్ లీక్ తర్వాత ఆత్మహత్య చేసుకున్న వారి కుటుంబాలకు నష్టపరిహారం ఇచ్చే అంశంపై స్పందిస్తూ, ప్రభుత్వానికి పూర్తి సానుభూతి ఉందని, నిబంధనలకు లోబడి గరిష్ట నష్టపరిహారం అందజేస్తామని నడ్డా పేర్కొన్నారు.

**BYTE- JP NADDA**

ఇరువర్గాల మధ్య కుదిరిన ఒప్పందాలు నిర్దేశిత గడువులోగా అమలవుతాయనే నమ్మకంతో, సీజేపీ అధికార ప్రతినిధి - సౌరవ్ దాస్ ఆందోళనను ఉపసంహరించుకుంటున్నట్లు ప్రకటించారు.

**BYTE-SAURAV DAS**

**NSD**

---------------------------

**JOSHI-EDU MINISTER**

ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా తర్వాత కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషి కొత్త విద్యాశాఖ మంత్రికానున్నారు. తన ప్రస్తుత శాఖలతో పాటుగా, విద్యా మంత్రిత్వ శాఖ అదనపు బాధ్యతలను కూడా జోషికి కేటాయించారు. జోషి ప్రస్తుతం వినియోగదారుల వ్యవహారాలు, ఆహార, ప్రజా పంపిణీ, నూతన పునరుత్పాదక ఇంధన వనరుల శాఖ మంత్రిగా పని చేస్తున్నారు. కేంద్ర మంత్రివర్గం నుండి ధర్మేంద్ర ప్రధాన్ సమర్పించిన రాజీనామాను తక్షణమే అమల్లోకి వచ్చేలా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆమోదించారు.

**NSD**

---------------------------

**MANN KI BAAT**

ప్రధానమంత్రి నరేంద్రమోదీ తన మనసులోని ఆలోచనలను దేశ, విదేశాల ప్రజలతో పంచుకునే మన్ కీ బాత్ ప్రసంగం ఈ ఉదయం 11 గంటలకు ఆకాశవాణిలో ప్రసారం అవుతుంది. ఇది ప్రతినెలా ప్రసారమయ్యే రేడియో కార్యక్రమంలో 136 సంచిక. ఈ కార్యక్రమం ఆకాశవాణి, దూరదర్శన్ మొత్తం నెట్వర్క్, AIR న్యూస్ వెబ్సైట్, కేంద్ర సమాచార, ప్రసార శాఖ YouTube ఛానెళ్లలో కూడా ప్రత్యక్ష ప్రసారం అవుతుంది. హిందీ ప్రసంగం ముగిసిన వెంటనే తెలుగు అనువాదం ప్రసారం అవుతుంది. తిరిగి రాత్రి 8 గంటలకు తెలుగు అనువాదం పున ప్రసారమవుతుంది.

**NSD**

---------------------------

**PARLIAMENT - BILL**

రేపు లోక్‌సభలో పబ్లిక్ ఎగ్జామినేషన్స్ సవరణ బిల్లు 2026ను ప్రభుత్వం ప్రవేశపెడుతుంది. ఈ బిల్లు పబ్లిక్ ఎగ్జామినేషన్స్ చట్టం 2024ను సవరించాలని కోరుతోంది. దీనిని కేంద్ర మంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్ ప్రవేశపెడతారు. ప్రశ్నాపత్రాల లీకేజీలు, పరీక్షలలో అవకతవకలకు పాల్పడే కేసుల్లో కఠినమైన శిక్షలను విధించడానికి, అలాగే ఫాస్ట్ ట్రాక్ కోర్టులను ఏర్పాటు

చేయడానికి ఉద్దేశించిన ముసాయిదా బిల్లుకు శుక్రవారం కేంద్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది.

**NSD**

---------------------------

**NADDA-PHARMA SECTOR**

కేంద్ర రసాయనాలు, ఎరువుల శాఖ మంత్రి జె.పి. నడ్డా నిన్న న్యూఢిల్లీలో లఘు ఉద్యోగ భారతి ఫార్మా సదస్సు 2026ను ప్రారంభించారు. భారత ఫార్మాస్యూటికల్ రంగం నూతన ఆవిష్కరణలను ప్రోత్సహిస్తూ, ఉపాధిని కల్పిస్తూ, అందుబాటు ధరల్లో ఆరోగ్య సంరక్షణను అందిస్తూ, ప్రపంచ నాయకత్వాన్ని బలపరుస్తూ దేశ నిర్మాణానికి ఒక మూలస్తంభంగా నిలుస్తోందని నడ్డా పేర్కొన్నారు.

**NSD**

---------------------------

**NEW. CRICKET - IND VS ZIM**

మూడు టీ20ల పురుషుల క్రికెట్ సిరీస్ లో భాగంగా నిన్న హరారేలో జరిగిన రెండవ మ్యాచ్ లో భారత్ – జింబాబ్వే ను 90 పరుగుల తేడాతో ఓడించి, సిరీస్ లో 2-0 ఆధిక్యాన్ని సాధించింది. కొత్త టీ20 కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ సారథ్యంలో భారత్ సాధించిన తొలి సిరీస్ విజయం ఇది. భారత్ నిర్దేశించిన 220 పరుగుల లక్ష్యఛేదనలో జింబాబ్వే 18వ ఓవర్లోనే కేవలం 129 పరుగులకు ఆలౌటైంది.

**NSD**

---------------------------

**IMD-WEATHER EVE**

మహారాష్ట్ర, ఒడిశాలో ఈరోజు భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ రెడ్ అలర్ట్ జారీ చేసింది. రాబోయే రెండు రోజులలో ఛత్తీస్‌గఢ్, గుజరాత్,

కొంకణ్, గోవా ప్రాంతాలలో కూడా భారీ నుండి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది. ఆంధ్రప్రదేశ్, మధ్యప్రదేశ్, పశ్చిమ బెంగాల్, హిమాచల్ ప్రదేశ్, జమ్మూ కాశ్మీర్, లద్దాఖ్, జార్ఖండ్, ఉత్తరాఖండ్, రాజస్థాన్, ఈశాన్య భారతదేశంలోని కొన్ని ప్రాంతాలలో భారీ వర్షాలు కురుస్తాయని కూడా తెలిపింది. అండమాన్ నికోబార్ దీవులు, ఆంధ్రప్రదేశ్, పశ్చిమ బెంగాల్, కర్ణాటక, తమిళనాడు, పుదుచ్చేరి, కారైకాల్‌లలో రేపటి వరకు ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కురుస్తాయని IMD తెలిపిది. బీహార్, కర్ణాటక, జమ్మూ కాశ్మీర్, లద్దా  , జార్ఖండ్, కేరళ, మాహే, ఒడిశా, కర్ణాటక, తెలంగాణలలో కూడా ఇటువంటి వాతావరణ పరిస్థితులే ఉంటాయని ఆ శాఖ పేర్కొంది.

**NSD**

--------------------------

**SHUKLA :: AARTI** **MP-I**

**26.07.2026**

**PRESIDENT VISIT**

President Droupadi Murmu returned to New Delhi this morning after concluding her State Visit to Moldova, North Macedonia and Romania. During the visit, the President held high-level engagements aimed at strengthening India’s strategic partnerships with the three European countries and expanding cooperation in areas of mutual interest.

The visit marked several historic milestones, including the first-ever State Visit by an Indian President to Moldova and North Macedonia, and the first State Visit by an Indian President to Romania in over three decades. Throughout the State Visit, President Murmu held delegation-level talks with the Heads of State, addressed business forums and interacted with members of the Indian diaspora.

The President also received honorary recognition from the Bucharest University of Economic Studies in Romania, reflecting the growing academic and people-to-people ties between India and Romania. During the visit, she highlighted India’s rapid economic growth, technological advancement and commitment to global cooperation, while encouraging stronger partnerships in trade, innovation, education, digital technology

and renewable energy.

President Murmu's visit has imparted fresh momentum to India's engagement with Eastern Europe and further deepen bilateral relations with Moldova, North Macedonia and Romania.

**SUBHSHREE MAHAPATRA/WHATSAPP/DELHI/0446**

**SHUKLA MP-I 26.07.2026**

**JOSHI-EDU MINISTER**

Union Minister Pralhad Joshi will be the new Education Minister following the resignation of Dharmendra Pradhan. Mr Joshi has been assigned the charge of the Ministry of Education, in addition to his existing portfolio. Mr Joshi is currently serving as the Minister of Consumer Affairs, Food and Public Distribution and New and Renewable Energy.

President Droupadi Murmu has accepted the resignation of Dharmendra Pradhan from the Union Council of Ministers, with immediate effect.

**CB/ANAND/PRIYA/0454**

**SHUKLA MP-I 26.07.2026**

**PM - VIKSIT VIBRANT VILLAGE**

Prime Minister Narendra Modi will interact with participants of the Viksit Vibrant Village Programme 2026 at 4:30 PM today via video conferencing. Over 400 youth participants, representing every State and Union Territory, will interact with the Prime Minister. The Viksit Vibrant Village Programme 2026 was organised in two phases from 4$^{th}$ to 30$^{th}$ of last month, covering 74 vibrant villages across Ladakh, Himachal Pradesh and Uttarakhand. The participants were selected through a nationwide online quiz competition that witnessed participation from more than three lakh youth.

As part of the programme, participants lived with local communities and undertook activities such as Swachhta drives, awareness campaigns on Government schemes, Yuva Sammelans, cultural exchange programmes, tree plantation drives, Mini Model Panchayat simulations, interactions with

local artisans and visits to institutions of strategic importance. The programme provided participants with first-hand exposure to the socio-economic landscape, cultural heritage and developmental aspirations of India's frontier regions, while fostering community participation, national integration and a deeper understanding of the strategic importance of border villages.

The Viksit Vibrant Village Programme, implemented through MY Bharat, has been conceptualised to realise Prime Minister's vision of treating India's border villages as the first villages of the nation and making them active partners in the journey towards Viksit Bharat.

**CB/VISHNU/NITIKA/0423**

**SHUKLA MP-I 26.07.2026**

**PARLIAMENT - BILL**

The government will introduce the the Public Examinations (Prevention of Unfair Means) Amendment Bill, 2026 in the Lok Sabha tomorrow. The Bill is listed in the business of the House for Monday. The Bill seeks to amend the Public Examinations (Prevention of Unfair Means) Act, 2024. It will be introduced by Union Minister Dr Jitendra Singh.

On Friday, Union Cabinet had approved a draft Bill to set up fast-track courts and to ensure stricter punishment in cases of paper leaks and exam malpractices.

**CB/Anand/0412**

**SHUKLA MP-I 26.07.2026**

**PM - MANN KI BAAT**

Prime Minister Narendra Modi will share his thoughts with the people of the country and abroad in the Mann Ki Baat programme on Akashvani at 11 AM today. It will be the 136th episode of the monthly radio programme. The programme will be broadcast across the entire Akashvani and Doordarshan network, the AIR News website, and the Newsonair mobile app. It will also be live-streamed on the YouTube channels of AIR News, DD News, the PMO, and the Ministry of Information and Broadcasting. Akashvani will broadcast the programme in regional languages immediately after the Hindi broadcast.

**CB/NITIKA/ANAND/0406**

**PARAS** **EP-II**
**25-07-26**

**NEW. CRICKET - IND VS ZIM (WITH V/C)**

In Men's Cricket, India defeated hosts Zimbabwe by 90 runs in the second T20 International of three-match series in Harare. With this win, the Men-in-Blue have registered an unassailable 2-nil lead in the series. A report:

**V/C - CHIRAG**

***"This win for the Men in Blue marks the first series win under the captaincy of new T20 skipper Shreyas Iyer. Chasing a huge target of 220 runs set by India, Zimbabwe got bundled out for just 129 runs in the 18th over. India's batting all-rounder Abhishek Sharma impressed with his bowling skills and bagged 3 wickets. Moreover, Debutant Yash Thakur and Prince Yadav each picked up 2 wickets.***

***Earlier, after being invited to bat first, India posted 219 for 5 in stipulated 20 overs, riding on Ishan Kishan's 81 runs off just 44 balls. Tilak Verma also contributed crucial 60 runs in just 29 deliveries and remained unbeaten at the crease. CHIRAG JHA FROM SPORTS DESK."***

**CHIRAG/NET/2102 HRS**

**SHUKLA** **MP-I** **26.07.2026**

**GOVT - CJP TALKS**

The CJP has withdrawn its agitation after the government agreed to its demands. Union Ministers J P Nadda and Dr Jitendra Singh held the third round of discussion with the CJP delegation yesterday focusing on its demands for reforms in the examination system and measures to prevent paper leaks. Addressing a joint press conference with CJP delegation in New Delhi, Mr Nadda said that during the meeting, the government agreed to the demands of CJP that no action should be taken against the protesters and no FIRs should be filed against them. Mr Nadda said, the government has also accepted that if any FIR has been registered, it will be withdrawn and copies of FIRs will also be provided. On the issue of

compensation to the families of those who committed suicide following the NEET UG paper leak, Mr Nadda said that the government has full sympathy and it will ensure to provide maximum compensation, in accordance with the rules and regulations.

**(BYTE- JP NADDA)**

On the five point charter given by the CJP for reforms in examinations, Mr Nadda said that the government will deeply think about the charter and will do whatever is possible after holding deliberations with the CJP.

**(BYTE- JP NADDA)**

CJP's Chief Spokesperson Saurav Das announced to withdraw the agitation in good faith expressing hope that the agreed-upon terms will be executed within the agreed-upon timelines.

**(BYTE-SAURAV DAS)**

Meanwhile, CJP's National Spokesperson Ashutosh Ranka appealed to all the protesters to withdraw immediately and return home peacefully.

**(BYTE-ASHUTOSH RANKA)**

**CB/ANAND/NITIKA/BHANU/0504**

**PARAS EP-I 25-07-2026**

**NADDA-PHARMA SECTOR**

Union Minister for Chemicals and Fertilizers J P Nadda today inaugurated the Laghu Udyog Bharati Pharma Conclave 2026 in New Delhi. In a social media post, Mr Nadda said that India’s pharmaceutical sector is a key pillar of nation building driving innovation, creating jobs, ensuring affordable healthcare, and strengthening our global leadership. He added that the country has emerged as the world's largest supplier of generic medicines, a leading vaccine producer, and a trusted pharmaceutical exporter to over 2 hundred countries, under the leadership of Prime Minister Narendra Modi. The Minister urged everyone to work together to continue strengthening India's position as the trusted Pharmacy of the World.

**PRIYA/2035 HRS**

**PARAS** **EP-I** **25.07.2026**

**IMD-WEATHER EVE**

India Meteorological Department (IMD) has issued a red color warning for extremely heavy rainfall tomorrow over Madhya Maharashtra and Odisha. Heavy to very heavy rainfall conditions are also likely to prevail over Chhattisgarh, Gujarat, Konkan and Goa during the next two days. The Weather Department said that Coastal Andhra Pradesh, East Madhya Pradesh, Gangetic West Bengal, Himachal Pradesh, Jammu and Kashmir, Ladakh, Jharkhand, Uttarakhand, West Rajasthan and parts of North East India are expected to witness heavy rainfall conditions tomorrow. IMD has also forecast thunderstorms accompanied with lightning and gusty winds over Andaman and Nicobar Islands, Andhra Pradesh, Gangetic West Bengal, North Interior Karnataka, Tamil Nadu, Puducherry and Karaikal till 27th of this month. Similar conditions will also prevail over Bihar, Coastal Karnataka, Jammu and Kashmir, Ladakh, Jharkhand, Kerala, Mahe, Odisha, South Interior Karnataka and Telangana tomorrow.

**<><>SAUMYA/PRIYA/ 1956 HRS**